గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 13-08-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-08-13 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-08-14 | 2021-08-15 | 2021-08-16 | 2021-08-17 | 2021-08-18 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 25.0 | 21.0 | 19.0 | 25.0 | 20.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.2 | 35.3 | 35.7 | 33.6 | 34.1 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.4 | 25.6 | 26.1 | 26.3 | 26.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 75 | 73 | 73 | 82 | 81 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 52 | 48 | 48 | 48 | 62 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 14.0 | 12.0 | 13.0 | 14.0 | 16.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 320 | 320 | 320 | 320 | 320 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ వర్ష సూచన ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 25-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

రైతులు ఆగష్టు మాసంలో ప్రత్యామ్నాయ పంటలను విత్తుకోవాలి. దీనికి గాను కంది, ఆముదము, సజ్జ, కొర్ర, అనప, అలసంద గోరుచిక్కుడు వంటి పంటలను విత్తనశుద్ధి చేసి నేలలో తేమ ఉన్నట్లయితే విత్తుకోవాలి

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగలో రసం పీల్చు పురుగులు ఆశించే అవకాశం ఉన్నది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) థయోక్లోప్రిడ్ 0.25 మి.లీ

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | ప్రస్తుతం వరి పంటలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • గత వారం వర్షం కురిసి ప్రస్తుతం తేమ ఉన్నచోట్ల పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సం యొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణం వేరుశనగలో ముందుగా ఆశించు ఆకు మచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా హెక్సాకోనజోల్ 2 మి. లీ./లీ. పంట తడిచేల పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం వేరుశనగ పంటలో మొదలు కుళ్ళు ఆశించే అవకాశం ఉంది. నివారణగా ఎకరాకు 400 మి. లీ. హెక్సాకోనజోల్ 200 లీటర్ల నీటికి కలిపి మొక్కంట తడిచేలా పిచికారి చెయ్యాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటకు పీక పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా పంటకు దగ్గర దగ్గరగా నీటి తడులివ్వాలి. ఎండోసల్ఫాన్ 2 మి.లీ./ లీటరు నీటికి చొ.న. కలిపి పంట నాటిన 6 మరియు 9 వారాలలో పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • ప్రస్తుతం జొన్న మరియు మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10 చొప్పున అమర్చుకొని బుట్టకు 10 పురుగులు కనిపించిన వెంటనే నివారణగా • బాల్య దశలో ఉన్న మొక్కలపై మొదటి మరియు రెండవ దశ లార్వాల నివారణగా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. • మూడవ మరియు నాల్గవ దశ లార్వాల నివారణగా థయోడికార్బ్ 2 గ్రా./ లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు స్పైనోసాడ్ 0.3 మి.లీ. (లేక) ఫ్లూబెండమైడ్ 0.4 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ o.3 మీ. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం టమోటలో ఆకు మాడు తెగులు ఆశినచడానికి అనుకూలం. నివారణగా మాంకోజెబ్ 3 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) ప్రొపికోనజోల్ 1 మి. లీ./ లీ. నీటికి కలిపి 15 రోజుల వ్యవధితో 3 లేక 4 సార్లు పిచికారి చెయ్యాలి. |